


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 24-6-2026 www.prajajyothinews.com పేజీలు : 8

# ఏసీబీ వలలో ఎక్సైజ్ చేప..

**నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి అరెస్ట్**

**నిజామాబాద్, జూన్ 23**

ఆదాయానికి మించి ఆస్తుల కేసులో నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కొమ్మూరి మల్లారెడ్డిని ఏసీబీ అధికారులు మంగళవారం అరెస్టు చేశారు. ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణలు, ఫిర్యాదుల నేపథ్యంలో... మచ్చబొల్లారంలోని మల్లారెడ్డి నివాసంలో, ఆయన బంధువులు, కుటుంబసభ్యులకు చెందిన ఇళ్లు, కార్యాలయాల్లో 11 చోట్ల ఏసీబీ అధికారులు సుదీర్ఘంగా తనిఖీలు చేశారు. ఆయన భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు వారు ఈ సోదాల ద్వారా గుర్తించారు. ఒక వాణిజ్యభవనం, నాలుగు ఇళ్లు, 8 ఇళ్ల స్థలాలు, 10.23 ఎకరాల వ్యవసాయ భూమి.. మల్లారెడ్డి. ఆయన కుటుంబ సభ్యులు, బినామీల పేరిట ఉన్నట్లు వెల్లడైంది. మల్లారెడ్డి ఇంట్లో జరిపిన సోదాల్లో రూ.3.31 లక్షల నగదు, మూడు బ్యాంకు లాకర్ల వివరాలు లభ్యమయ్యాయని.. ఆయన బ్యాంకు ఖాతాలో రూ.50 లక్షల బ్యాలెన్స్ ఉన్నట్టు గుర్తించామని, బ్యాంకు లాకర్లు ఆయన భార్య పేరిట ఉన్నాయని ఏసీబీ అధికారులు తెలిపారు. నిజామాబాద్‌లోని జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో సోదాలు నిర్వహించిన తర్వాత మల్లారెడ్డిని అక్కడి నుంచి మచ్చబొల్లారంలోని ఇంటికి ఏసీబీ అధికారులు తీసుకొచ్చారు. ఆరేళ్లుగా నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా ఉన్న మల్లారెడ్డి.. ఒక రిటైర్డ్ హెడ్‌కానిస్టేబుల్ ద్వారా తన కార్యాలయంలో అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఆయన అక్రమార్జనపై పలు ఫిర్యాదులు వస్తున్న క్రమంలో ఏసీబీ అధికారులు ఇటీవలే ఆయనపై ప్రాథమిక విచారణ జరిపి.. సోమవారం ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే మంగళవారం సోదాలు నిర్వహించారు. మల్లారెడ్డిని ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నామని, ఇంకా దర్యాప్తు కొనసాగుతుందని, లాకర్లు తెరవాల్సి ఉందని ఏసీబీ డీజీ చారుసిన్హా ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు గుర్తించిన ఆయన ఆస్తుల విలువ రిజిస్ట్రేషన్ ధరల ప్రకారం రూ.3 కోట్లు అని, వాస్తవ ధర ఇంతకన్నా ఎన్నో రెట్లు అధికంగా ఉంటుందని ఆమె వివరించారు.



# రానున్న 2 వారాలు వర్షాలే

## రాష్ట్రమంతా విస్తరించిన నైరుతి

**హైదరాబాద్, జూన్ 23**

రాష్ట్రంలో వచ్చే రెండు వారాల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. నైరుతి రుతుపవనాలు రాష్ట్రమంతా విస్తరించిన నేపథ్యంలో అన్ని జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని చెబుతున్నారు. బుధ, గురు వారాల్లోనూ పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇదిలా ఉండగా, సోమవారం అర్ధరాత్రి తెలంగాణ వ్యాప్తంగా వర్షం దంచికొట్టింది. రాజధాని హైదరాబాద్‌తోపాటు పెద్దపల్లి జిల్లాలో కుండపోతను తలపించింది. పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్ మండలం కునారంలో అత్యధికంగా 17.2సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి, శేరిలింగంపల్లి, రామచంద్రాపురం, హైదరాబాద్ పరిధిలోని చందానగర్‌లో 12 సెంటీమీటర్ల చొప్పున వర్షం కురిసింది. రాష్ట్రవ్యాప్తంగా 35 మండలాల్లో వర్షం కురిసిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇదిలా ఉండగా, జూన్ నెలలో తెలంగాణలోని 18 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) వెల్లడించింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో నమోదైన వర్షపాత వివరాలతో కూడిన మ్యాప్‌ను ఐఎండీ విడుదల చేసింది. అందులో తెలంగాణలో 40శాతం మేర లోటు వర్షపాతం నమోదైనట్లు తెలిపింది. జూన్ నెలలో రాష్ట్రవ్యాప్త సగటు సాధారణ వర్షపాతం 130మిల్లీమీటర్లు కాగా, ఇప్పటివరకు 81.4మిల్లీమీటర్లే నమోదైనట్లు పేర్కొంది. వరంగల్, సిద్దిపేట, హన్మకొండ జిల్లాల్లో తీవ్ర లోటు వర్షపాతం నమోదవగా, మంచిర్యాల, గద్వాల, కామారెడ్డి, మేడ్చల్, ఆసిఫాబాద్, భువనగిరి, మెదక్, నిర్మల్, జనగామ, సిరిసిల్ల, ఆదిలాబాద్, కరీంనగర్, మహబూబాబాద్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైనట్లు వెల్లడించింది.



# పాలమూరును పట్టించుకోని బీఆర్ఎస్

**అందుకే ప్రజలు గుణపాఠం చెప్పారు: జూపల్లి**

**హైదరాబాద్, జూన్ 23**

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, అందుకే గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాటం చెప్పారని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, మధుసూధన్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నేత మాటలను ప్రజలు ఇప్పటికీ నమ్మట్లేదు కాబట్టే ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ ప్రతిష్ఠ ఎందుకు దిగజారిందో ఆత్మపరిశీలన చేసుకోవాలని హరీశ్‌రావుకు సూచన చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టులకు ఖర్చు చేసింది కేవలం రూ. 6 వేల కోట్లు మాత్రమేన న్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలనలో రూ. 8 వేల కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన వివరించారు. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాల అమలుపై సిరిసిల్ల, సిద్దిపేట నియోజవర్గాల్లో చర్చకు సిద్ధమా అంటూ కేటీఆర్, హరీశ్‌రావులకు మండలిలో ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ సవాల్ విసిరారు.

# ప్రజారోగ్య పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

## కమిషనర్ బి. శరత్ చంద్ర



**నల్గొండ టౌన్ జూన్ 23,(ప్రజాజ్యోతి ):**
వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజారోగ్య పరిరక్షణ, పారిశుద్ధ్య నిర్వహణ, అంటువ్యాధుల నివారణ, ఇందిరమ్మ ఇండ్ల అమలు, ఆస్తి పన్ను వసూళ్లు, మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరం లో డెంగ్యూ, మలేరియా, కలరా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. ప్రతి వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ, దోమల వ్యాప్తికి కారణమయ్యే నిల్వ నీటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. ప్రజల్లో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు, రిసోర్స్ పర్సన్స్, శానిటేషన్ సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తూ కాలనీలు, డివిజన్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, ఎక్కడైనా నీరు నిల్వ ఉన్నా లేదా పారిశుద్ధ్య సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత లబ్ధిదారుల ఎంపిక, ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన పేదలకు గృహాలు అందేలా చర్యలు చేపట్టాలని వార్డ్ ఆఫీసర్లకు సూచించారు. అలాగే గతంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో అవసరమైన మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలో సుమారు రూ.32 కోట్ల మేర ఉన్న ఆస్తి పన్ను బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ తెలిపారు. పట్టణ అభివృద్ధికి అవసరమైన రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పైప్‌లైన్లు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. టి.యు.ఎఫ్.ఐ.డిసి నిధులతో చేపడుతున్న పనులను వేగవంతం చేయడంతో పాటు, కొత్తగా మంజూరైన ఫిల్టర్ బెడ్ నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు.నగరంలో అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు టౌన్ ప్లానింగ్ విభాగం కఠినంగా వ్యవహరించాలని, ఎల్ఆర్ఎస్‌కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇకపై వారానికొకసారి జరిగే సాధారణ సమీక్షలతో పాటు శాఖల వారీగా ప్రత్యేక సమీక్షలు నిర్వహించి, పెండింగ్ పనులపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కమిషనర్ తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వర్షాకాలం లో ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ వ్యర్థాలు, హానికర వ్యర్థాలను విడివిడిగా మున్సిపల్ వాహనాలకు అందించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స కోసం ఖర్చు చేయడం కంటే ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పి. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. మనోహర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ కృష్ణవేణి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. అశోక్, అసిస్టెంట్ ఇంజనీర్లు దిలీప్, ప్రవీణ్, అసీం బాబా, శానిటరీ సూపర్వైజర్ జి. శ్రీనివాస్, మేనేజర్ కళ్యాణి, రెవెన్యూ అధికారి శివరాం రెడ్డి, వార్డ్ ఆఫీసర్లు, సెక్షన్ క్లర్కులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలు..





**కనగల్, జూన్ 23(ప్రజా జ్యోతి ):**
భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతున్న ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటిరోజు తెల్లవారుజాము నుంచే ఆలయ పరిసరాలలో మంగళ వాయిద్యాల నడుమ వేదమంత్రాల ఘోష మారుమోగింది. సుప్రభాత సేవ, లలితా సహస్ర నామార్చన, బాలభోగ నివేదనతో జాతర ప్రారంభమైంది.ఆలయ ప్రకార మండపంలో వేద పండితులు అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహించారు. దేవి మూల మంత్ర హోమములు, మహా నివేదన, గవ్యాంత పూజలు, నిత్య హోమములు, విగ్నేశ్వర పూజలు, అఖండ దీపారాధన, తీర్థ ప్రసాద గోష్టి, చండీహోమం, బలిహరణ, అంకురార్పణ, ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్టాపన, బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు ఎదుర్కోళ్ళు మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు బుధవారం శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ - జమదగ్ని మహామునిల కళ్యాణం వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ కన్నుల పండుగ నిర్వహించనున్నారు. అమ్మవారి కళ్యాణానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరుకానున్నారు. అమ్మవారి కళ్యాణానికి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. అమ్మవారి 24వ వార్షిక తిరుకళ్యాణ మహోత్సవమును భక్తులు తిలకించేందుకు అన్ని ప్రాంతాల నుంచి వేలాదిగా తరలిరానున్నారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ భాస్కర్, ఆలయ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ లు ముత్తయ్య, గోపాల్ రెడ్డి, యాదగిరి, ఆలయ అర్చకులు మల్లాచారి, శ్రవణ కుమారాచార్యులు, ఉమామహేశ్వరరావు, దామోదర్ రావు, ఆలయ ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది నాగేశ్వరరావు, ఉపేందర్ రెడ్డి, ఆంజనేయులు, నాగరాజు, శ్రీకర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై విద్యార్థులకు పోలీసుల అవగాహన



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 23, (ప్రజాజ్యోతి) :**
విద్యార్థులు డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సంస్థాన్ నారాయణపురం ఎస్సై జగన్ సూచించారు. మంగళవారం మండలంలోని సర్వేల్ గురుకుల పాఠ శాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు డ్రస్సు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ట్రగ్సు మతపదార్థాలు జీవితాలను సర్వనాశనం చేస్తాయని హెచ్చరించారు. మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులతో 100 మీటర్ల పరుగు పందెం నిర్వహించి విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించాలి

**టీయూడబ్ల్యూజే-143 నల్గొండ జిల్లా.. అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్**



**నల్లగొండ, జూన్ 23,(ప్రజా జ్యోతి ):**
నల్లగొండ జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజే-143 జిల్లా కమిటీ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)ను కోరారు .ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే143 జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో డీఈఓకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల పిల్లలకు గత అనేక సంవత్సరాలుగా 50 శాతం ఫీజు రాయితీ అమలులో ఉందని గుర్తు చేశారు. అదే విధానాన్ని 2026--27 విద్యా సంవత్సరంలో కూడా కొనసాగించేలా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలలు ఇప్పటికే పునఃప్రారంభం కావడంతో ఫీజుల చెల్లింపుల విషయంలో జర్నలిస్టు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం, విద్యాశాఖ సానుకూలంగా స్పందించి ఈ విద్యా సంవత్సరానికి కూడా ఫీజు రాయితీ సౌకర్యాన్ని కొనసాగిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే-143 జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు ఫయాముద్దీన్, నరహరి, శ్రీనివాస్, వెంకట మధు, సల్వది జానయ్య, ఓడపల్లి మధు,భోగరి రామకృష్ణ, ప్రవీణ్, లింగమయ్య పాల్గొన్నారు.

# గేదెను ఢీకొని యువ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దుర్మరణం



గరిడేపల్లి,జూన్ 23,(ప్రజా జ్యోతి): గేదెను ఢీకొని యువ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దుర్మరణం చెందిన సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పనపేట గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది.స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం చిలుకూరు మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన గోపి దేశి నవీన్ (35) అనే యువకుడు తన అత్తగారి గ్రామమైన గరిడేపల్లికి వచ్చి,అనంతరం తన పల్సర్ బైక్‌పై తిరుగు ప్రయాణం అవుతుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు.మార్గమ ధ్యంలో ప్రమాదవ శాత్తు రోడ్డుపైకి వచ్చిన పాడి గేదెను బైక్ ఢీకొనడంతో నవీన్ తీవ్రంగా గాయపడ్డా డు.వెంటనే స్థానికులు స్పందించి 108 అంబులెన్స్ ద్వారా హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించగా,చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు.ఈ ప్రమాదంలో బైక్‌పై వెనుక కూర్చున్న మరో యువకుడు స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.మృతుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తుండగా, ఆయన మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగి పోయారు.మృతుడి భార్య పుష్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# అనంతగిరి పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నర్సింహా

## మహిళల భద్రతకు ప్రాధాన్యం.. ఎస్పీ నరసింహ



అనంతగిరి జూన్ 23 (ప్రజాజ్యోతి): జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీలలో భాగంగా అనంతగిరి పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ నర్సింహా తనిఖీ చేశారు. ఎస్పీ కి డీఎస్పీ శ్రీనివాసరెడ్డి , ఇన్చార్జి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి , ఎస్ఐ నవీన్ కుమార్ గౌరవ వందనంతో స్వాగతం తెలిపారు. పోలీసు సిబ్బంది నిర్వహించిన కవాతుని పరిశీలించి పోలీసు సిబ్బంది పరికరాలను తనిఖీ చేశారు. సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకు. అనంతరం పోలీస్ స్టేషన్ నందు నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డ్ లను పరిశీలించారు. స్టేషన్ నిర్వహణ రిసెప్షన్ సెంటర్ నిర్వహణ ఫిర్యాదుల నిర్వహణను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రతి ఫిర్యాదుదారుడికి భరోసా కల్పించడం వారికి రక్షణ కల్పించడం పోలీసు ప్రథమ విధి అన్నారు, మహిళా భద్రతకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యం ఇవ్వాలని మహిళా సంబంధిత ఫిర్యాదులకు ఫిర్యాదులు ఆలస్యం చేయకుండా వేగంగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. అనంతగిరి మండలం ఆంధ్ర బార్డర్, ఖమ్మం జిల్లా బార్డర్ కలిగి ఉంది అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా ను అరికట్టడంలో నిరంతరం నిఘా ఉంచి పటిష్టంగా కృషి చేయాలి సూచించారు. కేసులు పెండింగ్ లేకుండా దర్యాప్తు చేయాలని కోర్టులతో సమన్వయం చేసి ఎక్కువ కేసుల్లో నేరస్థులకు శిక్షలు పడేలా కృషి చేయాలి ఉంచారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆధునిక పోలీసులు నిర్వహించాలని సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పిస్తూ సైబర్ మోసాల నివారణ, రోడ్డు ప్రమాదాల నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఇన్చార్జి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దూం అలీ, ఎస్సై నవీన్ కుమార్, స్టోర్ ఇన్చార్జి ఎస్ఐ అఖిల్, డిసిఆర్బి ఏఎస్ఐ అంజన్ రెడ్డి, ఎస్పి సిసి జూనియర్ అసిస్టెంట్ సందీప్, ఐటి కోర్ కానిస్టేబుల్ సుమన్ ఉన్నారు.

# డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ నిర్వహణ



రామన్నపేట, జూన్ 23 ప్రజా జ్యోతి భారత ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల సుపరిపాలన పురస్కరించుకొని మరియు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమం మండలంలోని సిరిపురం గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కల రాజు , ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "నరేంద్ర మోదీ ఈ దేశ ప్రధాని అయిన తర్వాతే అంత్యోదయ సిద్ధాంతంతో 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్' అనే విధానంతో ప్రతి చిట్టచివరి వ్యక్తికి ఆర్థిక అభివృద్ధి ఫలాలు అందాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు" అని కొనియాడారు.అనంతరం డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం కోసం ముఖర్జీ గారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, మండల ఇంచార్జ్ కొరివి శంకర్, బిజెపి సీనియర్ నాయకులు ఏళ్ల సంజీవరెడ్డి, రాపోలు స్వామి, సిరిపురం ఉపసర్పంచ్ మూడుదుడ్ల అనూష రమేష్, మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, మండల ఉపాధ్యక్షుడు బట్టే రమేష్, పొడాల లక్ష్మీ, బడుగు యాదగిరి, రాపోలు విశ్వనాథం, ఏలే వెంకటనర్సు, గజం సత్యనారాయణ, తుంగ శివ, కొంగరి వెంకటేశం, గోషిక రథ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ నిధి యోజన పథకం అందలేదు..

## ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ కట్ట బిక్షం



చండూర్ జూన్ 23 (ప్రజా జ్యోతి) కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 'పీఎం కిసాన్ నిధి' యోజన పథకం అందలేదని నల్గొండ జిల్లా చండూరు మండలం ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ కట్ట బిక్షం ఆయన మాట్లాడుతూ తనకు 2019 సంవత్సరం నుంచి ఈ పథకం ద్వారా పైసా కూడా జమ కావడం లేదని, ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "పీఎం కిషన్ నిధి యోజన "పథకం సంవత్సరంలో మూడు విడతలుగా ఉండగా ఇప్పటివరకు 23వ విడుదలుగా వచ్చిన ఇప్పటివరకు ఆయనతో పాటు గ్రామంలో కొత్తగా భూములు కొనుగోలు చేసి, పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన మరికొంతమంది రైతులకు కూడా ఈ పథకం వర్తించడం లేదు. మాకు ఇప్పటి వరకు సుమారు 50 వేల పైగా నష్టం జరిగిందని. అందుకుగాను ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం "కిసాన్ నిధి యోజన "పథకం వెబ్ సైట్ మళ్లీ ఓపెన్ చేసి కొత్త వాళ్లకు అవకాశం ఇవ్వాలని కొత్తగా కొనుగోలు చేసిన రైతులకు నష్టం చేపడుతుందని ఆయన తెలిపారు. మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కేంద్ర మంత్రులు ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లి ఈ యొక్క పథకం వెబ్ సైట్ ను విడుదల చేయించి కొత్త రైతులకు పెట్టుబడి సహాయం అందేలా చూడాలని ఆయన తెలిపారు.

# విత్తనాలు ఎరువులపై రైతులకు అవగాహన



సంస్థాన్ నారాయణపురం, జూన్ 23, (ప్రజాజ్యోతి) : ప్రభుత్వ సూచించిన రైతులు సన్న ధాన్యం వడ్లను మాత్రమే పండించాలని, పప్పు ధాన్యాలు కూరగాయలు పండించాలని మండల వ్యవసాయ అధికారిని పూజ రైతులకు సూచించారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం పుట్టపాక గ్రామాలలో విత్తన మేళ కార్యక్రమాలను రైతు వేదికలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ విత్తనాలు వాడాలో ఎరువులు ఎంత మోతాదులో వాడాలో రైతులకు సూచించారు. నానో యూరియా నానో డిఏపిలను వాడాలని వివరించారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, విత్తన వ్యాపారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ శిక్షణకు తాత్కాలిక అధ్యాపకుల నియామకం

గరిడేపల్లి, జూన్ 23 (ప్రజా జ్యోతి): గరిడేపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాల యంగ్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నీట్ శిక్షణ తరగతులు నిర్వహించేందు కు తాత్కాలిక అధ్యాపకులను నియమించనున్నట్లు ఎస్‌వో శైలజ తెలిపారు.నీట్ శిక్షణలో భాగంగా బోటనీ,జువాలజీ,ఫిజిక్స్,కెమిస్ట్రీ సబ్జెక్టుల బోధన కోసం అర్హత కలిగిన సబ్జెక్టు నిపుణుల నుంచి ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించను న్నట్లు పేర్కొన్నారు.ఎంపికైన అధ్యాపకులు ప్రతిరోజూ తరగతులు నిర్వహించాల్సి ఉంటుందని,బోధనకు గంటకు రూ.650 చొప్పున పారితోషికం చెల్లించనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాల కోసం 99513 19952 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలి

**హాలియా,జూన్23(ప్రజా జ్యోతి) :**
మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో అనుముల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విత్తన మేళాను మంగళవారం జేడీఏ ఉల్లోజు వినోద్ కుమార్, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ రకాల విత్తనాలను ప్రదర్శించి వాటి ప్రత్యేకతలు సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేళాలో రైతులకు అవసరమైన వరి కంది తో పాటు వివిధ రకాల పంటల విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నేటి నుంచి ఈ నెల 30 తేదీ వరకు విత్తనమేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని రైతులు ఈ విత్తనమేళాను సందర్శించి తమ భూములకు అనువైన విత్తనాలను ఎంపిక చేసుకుని సాగు చేయాలని అధికారులు సూచించారు. ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్న వరి వంగడాలు బిపిటి 5204,కేఎన్ఎం1638,పిఎన్ఆర్ 15048,వరంగల్ 44,హెచ్ఎంటి, జైశ్రీరామ్ వంగడాలను సాగు చేసి క్వింటాకు రూ.500 బోనస్ పొందాలని అధికారులు సూచించారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం వలన వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున



రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకోవాలని అధికారులు కోరారు.ఎక్కువ నీరు అవసరమయ్యే వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలైన పత్తి పప్పు దినుసులు సాగు వైపు మొగ్గు చూపడం లాభాదాయకమని వారు హితవు పలికారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, కొత్తపల్లి పిఏసిఎస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,సర్పంచ్ అలుగుల బ్రహ్మానంద రెడ్డి,ఏ డి ఏ ఎం సరిత,ఏవో వెంకన్న, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీపై
## పలు సంఘాల ఆధ్వర్యంలో డీఈఓ కు ఫిర్యాదు



**మిర్యాలగూడ, జూన్ 23,(ప్రజాజ్యోతి):**
నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని ప్రైవేటు పాఠశాలలపై అధిక ఫీజుల దోపిడీకి నిరసనగా విజిలెన్స్ దాడులు నిర్వహించాలని మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారికి బీసీ సంఘాలు మరియు మాల మహానాడు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్,బిసి రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి లు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలయాజమాన్యాలు విద్య హక్కు చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాల ఆవరణలోనే అధిక ధరలకు నోట్ పుస్తకాలు, పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ మరియు సాక్స్ లు అమ్ముతూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నప్పటికిని మండల విద్యాశాఖ అధికారులు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. అదేవిధంగా ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలో ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని చెప్తుంటే ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు మాత్రం ఆ ఇష్టానుసారంగా ఎల్కేజీ విద్యార్థికి సైతం సుమారు 50 వేల రూపాయల ఫీజు వసూలు చేస్తూ హయ్యర్ క్లాసులలో లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు తనిఖీ నిర్వహించకుండా ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలకు కొమ్ము కాయడం సిగ్గుచేటు అన్నారు. అంతేకాకుండా అనేక ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు టెక్నో, ఐపీఎల్ బ్యాచ్ల పేరుతో పేద విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయల గుంజుతూ జలగల్లా పట్టిపీడిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారి ప్రైవేటు పాఠశాలలపై దాడులు జరిపి ఫీజులు తగ్గించి, పాఠ్యపుస్తకాలు మరియు నోటి పుస్తకాలు తక్కువ ధరలకు అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు ఇస్లావత్ సైదా నాయక్, మాల మహానాడు మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు పట్టేటి రమేష్, మురళి యాదవ్, చిలకల శ్రీను, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ పై మండల ప్రజలకు అవగాహన..




**నూతనకల్ జూన్ 23 (ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలో మంగళవారం తుంగతుర్తి సీఐ ఉపేందర్ రావు, ఎస్సై నాగరాజు లు డ్రగ్స్ పై మండల ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మారకద్రవ్యాల వినియోగం వల్ల జరిగే పరిణామాలను గురించి తెలియజేయడంతో పాటు వ్యక్తుల కుటుంబాలు, విద్యార్థులపై కలిగే దుష్ప్రభావాలను తెలియజేశారు. మారకద్రవ్యాల వల్ల ఆరోగ్య,సామాజిక ఆర్థికపరమైన నష్టాలు సంభవిస్తాయని సూచించారు. డ్రగ్స్ కు ఎంత దూరంగా ఉంటే అంత ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. తమ పరిసర ప్రాంతాల్లో మారకద్రవ్యాల విక్రయాలు, వినియోగం గురించి సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు డ్రగ్స్ నిర్మూలనకై సైనికుడలాగా పని చేయాలని, డ్రగ్స్ సోల్జర్ గా పేరు నమోదు చేసుకోవాలని సెల్ఫీ స్టిక్ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని కాపాడిన రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం

**హాలియా,జూన్23(ప్రజా జ్యోతి)**



మండలంలోని కొత్తపల్లి రెవిన్యూ గ్రామంలోని ప్రభుత్వ భూమిని రెవిన్యూ,పోలీస్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరించి కాపాడారు. గ్రామంలోని సర్వే నెంబర్ 20లో ఇందిరా క్రాంతి పథకం కింద పెట్రోల్ బంక్ నిర్మాణం కోసం స్థలాన్ని ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే సమాజ శ్రేయస్సు కోసం కేటాయించిన విలువైన ప్రభుత్వ భూమిలోకి కొందరు అక్రమంగా ప్రవేశించి తమ ఆధీనంలోకి తీసుకోవడానికి ప్రయత్నించారు ఈ విషయం తెలుసుకున్న అనుముల మండల రెవెన్యూ పోలీస్ అధికారులు రంగంలోకి దిగి ఆక్రమణదారుల ప్రయత్నాలను అడ్డుకొని ప్రభుత్వ భూమిని సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా తాహాసిల్దార్ బీ.చందర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తుల రక్షణ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. ప్రభుత్వ భూములు చెరువులు కుంటలు నక్షా బాటలను ఆక్రమించడానికి సాహసిస్తే అట్టి వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ద

# బైక్ ఢీకొని వృద్ధుడు మృతి

**మిర్యాలగూడ, జూన్ 23,(ప్రజాజ్యోతి):**



బైక్ ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం శివారు జంక్ తండా ఎక్స్ రోడ్డు వద్ద మంగళవారం జరిగింది. రూరల్ ఎస్ఐఎం లక్ష్మయ్య తెలిపిన వివరాల మేరకు జంక్ తండాకు చెందిన రమావత్ సక్రు (65) జడ్చర్ల – కోదాడ హైవే పక్కన టీ తాగి జంక్ తండా వెళ్లేందుకు నడుస్తూ రోడ్డు దాటుతుండగా, హాలియా నుండి మిర్యాలగూడ వైపు బైక్ పై వస్తున్న హాలియా మండలం చింతగూడెం గ్రామానికి చెందిన పిల్లి మారుతి అతివేగంగా వస్తూ సక్రును ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని కుమారుడు రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

# సన్న రకాల వరి విత్తనాలు కంది విత్తనాలు రైతులకు పంపిణీ



**ఆలేరు జూన్ 23 ప్రజా జ్యోతి**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ పటేల్ గూడెం గ్రామ రైతు వేదికలలో విత్తనమేల కార్యక్రమం మండల ఏవో శ్రీనివాస్ గురువారం నిర్వహించారు అనంతరం వారు రైతులకు సన్న రకాల వరి విత్తనాలు కంది విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం బోనస్ అందించే 7 వరి రకాలను రైతులకు తెలియజేశారు. కావున రైతులు 7 సన్నవరి రకాలను మాత్రమే సాగు చేసుకోవాలని వాటికి మాత్రమే బోనస్ వస్తుందన్నారు. రైతులు ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తక్కువ కాలంలో మరియు తక్కువ నీటితో సాగయ్యే పంటలను పండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఉప సర్పంచ్లు ఏఈవోలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలులో రివ్యూ సమావేశం

**ఆలేరు జూన్ 23 ప్రజాజ్యోతి**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని 10 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇంతమంది రైతులు ఎన్ని బస్తాల ధాన్యం విషయంపై మండల తాసిల్దార్ ఆంజనేయులు రివ్యూ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 2227 మంది రైతులు వద్ద 3,63,526 బస్తాల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సత్యనారాయణ, పిఎసిఎస్ సీఈవో వెంకటరెడ్డి, ఏఈఓలు శివకుమార్, భార్గవి , నిర్వాహకులు స్వామి తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణిలో ఆర్డీవోకి ఫిర్యాదు..

### తనిఖీ చేసిన ఇంచార్జీ ఎంపిడివో




**నిడమానూరు, జూన్ 23(ప్రజాజ్యోతి):**
మండలంలోని శాఖాపురం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం 2020 లో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసింది. కొద్ది రోజుల తరువాత అందులో మొక్కలు పెట్టి సంరక్షణ చేశారు. కొన్నాళ్ళకు వనం పక్కనే ఉన్న రంగయ్య అనే వ్యక్తి ఏపుగా పెరిగిన చెట్లను కొట్టివేశాడు. అంతటితో ఆగకుండా పార్క్ లో ఉన్న మొక్కలు మొత్తం పోయేలా చేశాడు. తరువాత అందులో గొర్రెలను(జీవాలను) పెంచుతున్నాడు. ఈ విషయంపై గ్రామానికి చెందిన ఆదర్శ యువజన సంఘం అధ్యక్షుడు కే. బాలకోటి రెడ్డి సోమవారం(22)న మిర్యాలగూడెంలో నిర్వహించిన ప్రజావాణిలో మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి పిర్యాదు చేశారు.వెంటనే స్పందించిన మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం నిడమనూరు ఇంచార్జీ ఎంపీడీవో ఇమాం శాఖాపురం గ్రామంలో విచారణ చేపట్టారు. ఆయనతో పాటు గ్రామ పంచాయతీ సెక్రెటరీ సైదులు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను, ఫిర్యాదు దారుడు ఆదర్శ యువజన సంఘం అధ్యక్షుడు కూన్ రెడ్డి బాలకోటి రెడ్డి, లక్ష్మయ్య గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్దే లక్ష్యంగా ఓరియంటేషన్ సదస్సు

**హాలియా,జూన్23(ప్రజా జ్యోతి)**



పట్టణాభివృద్దే లక్ష్యంగా రాష్ట్రంలో వి మున్సిపల్ చైర్మన్ లకు హైదరాబాదులోని సోమాజిగూడ మెర్క్యూర్ హోటల్ లో తెలంగాణ ప్రభుత్వ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలోని రాష్ట్రంలోని మున్సిపల్ చైర్మన్ లకు ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.సదస్సుకు హాజరైన హాలియా పురపాలక సంఘ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మున్సిపాలిటీలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా ప్రజల దాహార్తిని తీర్చేందుకు అమృత్ 2.0 పథకం కింద మంచి నీటి ట్యాంకుల నిర్మాణం,పట్టణా అభివృద్ధి, మౌలిక వసతిలో కల్పన స్వచ్ఛ భారత్ మిషన్ నిర్వహణ వంటి అంశాలపై ప్రజా ప్రతినిధులకు అధికారులు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీదేవి, మున్సిపల్ శాఖ డైరెక్టర్లు, జాయింట్ డైరెక్టర్లు,హెల్త్ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు పాల్గొని ప్రభుత్వ ఆశయాలను క్షేత్రస్థాయిలోకి ఏ విధంగా తీసుకెళ్లాలో మున్సిపల్ చైర్మన్ లకు విషయాన్ని దిశా నిర్దేశం చేశారు.

# మత్తు వద్దు.. ప్రగతి ముద్దు: సీఐ మన్మథ కుమార్

**- మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలి**

**- ప్రభుత్వ కళాశాలలో 'యాంటీ డ్రగ్ సోల్జర్' నమోదు కార్యక్రమం**

**- పోస్టర్లను ఆవిష్కరించిన సీఐ.. విద్యార్థులతో ప్రతిజ్ఞ**

**చౌటుప్పల్, జూన్ 23 (ప్రజాజ్యోతి):**
సమాజానికి పట్టిన మహమ్మారి మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని చౌటుప్పల్ సీఐ మన్మథ్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన 'యాంటీ డ్రగ్ సోల్జర్' నమోదు కార్యక్రమం, అవగాహన పోస్టర్ల ఆవిష్కరణకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

**- బంగారు భవితను నాశనం చేసుకోవద్దు..**

ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. దేశానికి వెన్నెముక లాంటి యువత, ముఖ్యంగా విద్యార్థి లోకం డ్రగ్స్ బారిన పడకుండా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్షణికానందం కోసం అలవాటు పడి, కన్నవారి కలలను, మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. మత్తు పదార్థాల రవాణా, వినియోగంపై సమాజంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో నిఘా ఉంచాలన్నారు.

**- సైనికుల్లా కదలండి!**

కళాశాల విద్యార్థులంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 'యాంటీ డ్రగ్ సోల్జర్లు'గా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సీఐ కోరారు. కేవలం నమోదుతోనే సరిపెట్టకుండా, తమ గ్రామాలు, పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వల్ల జరిగే నష్టాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ రహిత




సమాజ నిర్మాణానికి పోలీస్ శాఖ సర్వదా కట్టుబడి ఉంటుందని, ఈ మహమ్మారిని రూపుమాపేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.

**ఆకట్టుకున్న ప్రతిజ్ఞ**

అనంతరం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ అవగాహన పోస్టర్లను సీఐ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరితో "నేను డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడే సైనికుడిని" అని ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు అందించే లక్ష్యంతోనే ' విత్తన మేళా '

**-మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం**

**-నిడమానూరు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో విత్తన మేళా**

**నిడమానూరు ,జూన్ 23( ప్రజాజ్యోతి):**
రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి తెచ్చేవిధంగా లక్ష్యంతో విత్తన మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మంగళవారం నిడమానూరు రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విత్తన మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే విత్తన మేళా కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులచే ధ్రువీకరించబడిన రైతులకు అవసరమైన వరి విత్తనాలు, పప్పు, తృణధాన్యాల, కూరగాయల విత్తనాలు, నానో యూరియా,డి ఏ పి తదితర వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈనెల 23 నుండి 30వ తేదీ వరకు నిర్వహించే విత్తన మేళా కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ముఖ్యంగా సన్నరకాలదరి 25 + దీూ5204, ఖచీవీ 1638, ఎమీ (ౌశీఋ), ఖచీవీ ుూ, 18000, ఔ+ూ-44, =చీ= 15048 ల గూర్చి రైతులకు వివరించారు. అదేవిధంగా నానోయూరియా, నానో డి.ఎ.పి ఎరువులు,



ప్రత్యామ్నము పంటలు కంది, పెసర, మినుము, గూర్చి వివరించడం జరిగింది. రైతులపై విషయాలను దృష్టిలో పెట్టుకొని రాబోయే వానకాలంలో పంటలను సాగుచేసి అభిప్రాయాలను పొందుతారని సూచించారు.రైతుల ఆదాయ వృద్ధి, వ్యవసాయ అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతు సంక్షేమం కోసం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు సర్పంచి సంధ్యా శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి మునికృష్ణయ్య , ఉద్వాన శాఖ అదికారి రిషిత్ర, వ్యవసాయ విస్తరణ అధికారులు మధుకర్, క్రాంతి కుమార్, దుర్గాభవాని, ఉద్యాన విస్తరణ అధికారులు,రైతులు , విత్తన డీలర్లు పాల్గొన్నారు

## విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి

### ఆలేరు సబ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్

**ఆలేరు జూన్ 23 ప్రజా జ్యోతి**

పాఠశాల విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని అవసరమైనప్పుడు తల్లిదండ్రులు కూడా పిల్లలని మందలించాలని ఆలేరు సబ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటరాక్టివ్ స్టేషనల్ పై




అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ మరకద్రవ్యాల వ్యాసం వల్ల కలిగే శారీరక మానసిక మరియు సామాజిక పరిణామాలను వివరించారు దూరంగా ఉండవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యా యులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ మొత్తం 4131 కేంద్రాలను తక్షణమే రద్దు చేయాలి

**ఈ కేంద్రాలను అంగన్వాడీలకు అప్పగిస్తూ వెంటనే ప్రభుత్వం నిర్ణయం చేయాలి**

**ఐ సి డి ఎస్ ను బలోపేతం చేసి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ కు వినతి పత్రం**

**మొరిగాడి రమేష్ సిఐటియు జిల్లా నాయకులు**



**ఆలేరు జూన్ 23 ప్రజా జ్యోతి**
రాష్ట్ర ప్రభుత్వం తేదీ 26 -5 -2026 న జారీచేసిన ఆర్ సి నెంబర్ 830284 (2102) టీఎస్ ఎస్ / పి .డి . జి/టి 6 2025 సర్కులర్ తక్షణమే రద్దు చేయాలి ఈ కేంద్రాలను అంగన్వాడి లకు అప్పగిస్తూ వెంటనే ప్రభుత్వం నిర్ణయం చేయాలి ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి వినతి పత్రం సమర్పించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 70 వేల మంది అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఉన్నారని అన్నారు గత 50 సంవత్సరాల నుండి సేవలందిస్తున్నారని అన్నారు. వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారని ఆవేదన వ్యక్తం చేశారు వీరికి ఎలాంటి చట్టబద్ధమైన సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు .సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు నిర్వాదిక సమ్మె చేశారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని అన్నారు వచ్చిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో 18 000 ల వేతనం పెంచుతామని పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది అట్టి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ అంగన్వాడీలు టీచర్స్ ఆయాల సమస్యలను పరిష్కరిస్తామని అనేక హామీలను నెరవేరుస్తామని చెప్పిన ప్రభుత్వం వేతనాలు పెంచలేదు 24 రోజుల సమ్మె వేతనాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పిఆర్సి డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉండటం వల్ల అంగన్వాడి ఉద్యోగులు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతూ సమస్యలతో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని ఆయన అన్నారు సమస్యలను పరిష్కారం చేయకపోతే ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ కార్యకర్తలు లక్ష్మి ,మంజుల ,అనురాధ, అరుణ ,వాయిదా భాను, సరిత ,పుష్పలత ,శారద ,నవీన ,అనురాధ, భాగ్య, వసంత ,సంతోషి పద్మ విజయ ,సుశీల ,యాదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# చలో కొడంగల్ ర్యాలీని జయప్రదం చేయండి

**తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలిరావాలి**



**కోదాడ టౌన్, జూన్ 23 (ప్రజా జ్యోతి):**
ఈనెల 28వ తేదీన నిర్వహించ తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల చలో కొడంగల్ కృతజ్ఞత ర్యాలీని సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం కోదాడ పట్టణంలోని స్థానిక అమ్మ మెడికల్ ఏజెన్సీ ప్రాంగణంలో ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్ అధ్యక్షతన ఉద్యమకారుల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆవుల రామారావు, జిల్లా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కొరకు కేకే కమిటీని నియమించి, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు నిజమైన బంధువుగా మారారని కొనియాడారు. ఈ నేపథ్యంలోనే చేవెళ్ల నుండి కొడంగల్ వరకు భారీ కృతజ్ఞత ర్యాలీని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ర్యాలీకి సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు స్వచ్ఛందంగా, అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఉద్యమకారులు మట్టపల్లి శ్రీనివాస్, ఎల్లేష్ రావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పారితోషకం



**నిడమనూరు, జూన్ 23(ప్రజాజ్యోతి):**
పది ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ భాస్కర మిర్యాలగూడ వారి సహకారంతో కీర్తిశేషులు కర్నాటి శేషయ్య జ్ఞాపకార్థంగా మొదటి, ద్వితీయ, తృతీయ టాపర్లకు పారితోషకం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిడమానూరు మండలంలోని తుమ్మడం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శ్రీ కీర్తిశేషులు కర్నాటి శేషయ్య జ్ఞాపకార్థంగా కర్నాటి శేషయ్య కుమారులు కర్నాటి మురళి శిరీష, కర్నాటి శ్రీధర్ సంతోష దంపతుల చేతుల మీదుగా పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి స్థానం సాధించిన కే నందినికి పదివేలు, రెండు స్థానం సాధించిన కే కార్తీక్ కు రూ. 7,500 ,మూడవ స్థానం సాధించిన కే జ్యోతి కి రూ 5వేలు ఆర్థిక పారితోషకం లయన్స్ క్లబ్ భాస్కర మిర్యాలగూడ వారి సహకారంతో విద్యార్థులకు పారితోషకం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్ర వెంకటేశ్వర్లు , లైన్స్ క్లబ్ భాస్కర్ ,మిర్యాలగూడ పెద్దలు ఏచూరి మురారి భాగ్యలక్ష్మి, శేషయ్య కుమారుడు కనడ శ్రీధర్ పాల్గొన్నారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న ఉపాధ్యాయులు సైదిరెడ్డి, రవీందర్ రెడ్డి, అనిల్, నాగార్జున, రాంబాబు, సీనయ్య, పద్మావతి, నాగమణి, మాధవి లత, శారద , విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గాయం శ్యాంసుందర్ రెడ్డి



**నార్కట్ పల్లి, జూన్ 23 (ప్రజాజ్యోతి):**
నార్కట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా అక్కినపల్లి గ్రామానికి చెందిన గాయం శ్యాంసుందర్ రెడ్డి నీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాసు నరసింహ, జిల్లా పృథ్వీరాజ్, బత్తుల ఉశయ్య, దాసరి రాజు, బింగి కొండయ్య, పులిజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మందన పల్లి పాల సంఘం చైర్మన్ గా శ్రీశైలం

**ఆలేరు జూన్ 23 ప్రజా జ్యోతి**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందన పల్లి నార్మల్ మదర్ డైరీ సహాయ సహకార సొసైటీ పాల సంఘం చైర్మన్ గా కడకంచి శ్రీశైలం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి చంద్రశేఖర్ వారికి నియామక పత్రం అందజేశారు. అనంతరం పాల సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేణుక నరసయ్య, ఉప సర్పంచ్ శశిరేఖ సుదర్శన్, వాడు సభ్యులు ఫల సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# 7 రకాల సన్న వరి వంగడాల సాగుకే బోనస్

**విత్తన మేళాను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**చండూరు జూన్ 23(ప్రజా జ్యోతి):**
చండూరు మండలం కస్తాల గ్రామ రైతు వేదిక నందు మంగళవారం రోజున వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు విత్తన మేళా కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రభుత్వం ప్రకటించిన నిర్దేశిత ఏడు రకాల వరి సన్న రకాలైన బిపిటి-5204, ఆర్ఎన్ఆర్-15048, హెచ్ఎంటి-సోనా,జైశ్రీరామ్, కేఎన్ఎం-1638, డబ్ల్యూ జి ఎల్-44, మరియు కేఎన్ఎం-7715 వంగడాలను సాగు చేసిన రైతులకు మాత్రమే ప్రభుత్వం అందించే ప్రత్యేక బోనస్ వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే రైతులకు ఎరువుల కొరత లేకుండా, పారదర్శక సేవలు అందించేందుకు వీలుగా రూపొందించిన 'యూరియా బుకింగ్ యాప్' పనితీరు, దాని ప్రాముఖ్యత గురించి ఈ సందర్భంగా మంత్రులు రైతులకు వివరించారు. కస్తాల రైతు వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో చండూరు మండల వ్యవసాయ అధికారి, స్థానిక గ్రామ సర్పంచ్, పి ఎ సి ఎస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్టు భిక్షం,వ్యవసాయ విస్తరణ అధికారులు ఏఈఓ లు మండల పరిధిలోని మార్కెట్ కమిటీ చైర్మన్ దొట్టి నారాయణ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలే వెంకట్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మేకల సాగర్ రెడ్డి గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.